హోమ్‌వర్కు మాసము 22.03.2016

## హోమ్‌వర్కు వారము - 8

**హోమ్‌వర్కు -** "పూర్తి యజ్ఞంలోనూ మరియు నలువైపుల ఏ విధంగా వృద్ధి చేయాలి, బ్రాహ్మణులందరూ **నిర్విఘ్నంగా మరియు నిర్వికల్పంగా** ఎలా అవ్వాలి అని పరస్పరంలో ప్లాన్ ఆలోచించండి." **– శివ భగవానువాచ**

**1. స్వమానము** – నేను యజ్ఞ రక్షకుడను... విఘ్న వినాశకుడను.

– భగవంతుడు ఈ రుద్ర గీతా జ్ఞాన యజ్ఞాన్ని రచించి దాని బాధ్యతను బ్రహ్మా వత్సలైన మనకు ఇచ్చారు. ఇది మనందరి పరమ సౌభాగ్యము. ఈ యజ్ఞంలో సంపూర్ణ పాత సృష్టి స్వాహా అవ్వనున్నది మరియు నూతన యుగ సృజన జరుగనున్నది. ఈ యజ్ఞము యుగ పరివర్తన చేసేది. సృష్టి నియంత, మన తండ్రి నిజంగానే మనకు ఒక పెద్ద బాధ్యతను అప్పగించారు. ఈ యజ్ఞాన్ని రక్షించడము, దీనిని నిర్విఘ్నంగా చేయడము మరియు దీనిని సంపూర్ణతకు చేర్చడము మనందరి బ్రాహ్మణుల పరమ కర్తవ్యము.

– "మీ సర్వ మనోకామనలను తీర్చే ఈ యజ్ఞాన్ని మనస్ఫూర్తిగా సంభాళిస్తూ దీని సేవను చేయాలి." **– బాప్‌దాదా**

**2. యోగాభ్యాసం –**

1. నేను విఘ్న వినాశక ఫరిశ్తాను... నా ఉనికి సర్వ విఘ్నాలను నష్టం చేసేది... బాబా నుండి నిరంతరం శుద్ధమైన మరియు శక్తిశాలి కిరణాలను తీసుకుని నేను సర్వుల విఘ్నాలను నష్టం చేస్తున్నాను... నేను ఫరిశ్తాను బాప్‌దాదాతో కలిసి ప్రపంచంలోని ప్రతి మూలకు వెళ్ళి అక్కడి బ్రాహ్మణ కులభూషణ సోదరసోదరీలకు శుభ భావన, శుభ కామనలను మరియు నిర్విఘ్నులుగా అయ్యేందుకు సహయోగాన్ని ప్రదానం చేస్తున్నాను... అన్ని సేవాకేంద్రాలకు శక్తుల సకాశ్‌ను ఇస్తున్నాను... దీనిద్వారా అన్ని సేవాకేంద్రాలు నిర్విఘ్నంగా మరియు శక్తిశాలిగా అవుతూ ఉన్నాయి...
2. నేను యజ్ఞ రక్షకుడను... బాబాతోపాటు కంబైన్డుగా అయ్యి నేను నా శుద్ధమైన మరియు శక్తిశాలి సంకల్పాల వైబ్రేషన్లను పూర్తి యజ్ఞానికి వ్యాప్తి చేస్తున్నాను... దీని ద్వారా యజ్ఞమనే కోట నిర్విఘ్నంగా మరియు పటిష్టంగా అవుతుంది...

**3. ధారణ - నిర్వికల్ప మరియు నిర్విఘ్న స్థితి**

– ఎంతగా నిర్వికల్పంగా అనగా శ్రేష్ఠ స్వమానంలో మరియు సంకల్పాలలో స్థితి అవుతామో అంతగా నిర్విఘ్న స్థితి తయారవుతుంది. ఎక్కడ స్వ స్థితి శ్రేష్ఠంగా ఉంటుందో అక్కడ పరిస్థితులు అనగా విఘ్నాలు నిలువజాలవు. ఎక్కడ ఒక్కరి లగ్నము యొక్క అగ్ని ప్రజ్వలితమవుతుందో అక్కడ విఘ్నము ఉండదు.

**4. చింతన -**

– వ్యర్థ సంకల్ప వికల్పాలకు మరియు విఘ్నాలకు కారణము ఏమిటి?

– నిర్వికల్ప మరియు నిర్విఘ్న స్థితి ఎలా తయారవుతుంది? వ్యక్తిగతంగా/సామూహికంగా ప్రణాళికను ఆలోచించండి.

**5. తపస్వీల కొరకు –** ప్రియమైన తపస్వీకుల్లారా! ఈ యజ్ఞము మనకు తల్లివంటిది. ఈ తల్లి మనకు జన్మనిచ్చింది. పాలించింది, పోషించింది, మనల్ని పెద్ద చేసింది. జన్మించినప్పటినుండి ఈ యజ్ఞము మనల్ని రాజకుమారుడు – రాజకుమారివలె చూసుకుంది. మన ప్రతి మనోకామనను పూర్తి చేసింది. మనకు ప్రపంచంలోని సర్వ సంతోషాలను ఇచ్చింది. ఈ యజ్ఞము మనకు ఏమివ్వలేదు!... ఏమి చెయ్యలేదు!... ఇటువంటి యజ్ఞమాతకు మనం ఎంత సేవ చెయ్యాలి! రండి, మనమందరమూ ఒక దృఢ సంకల్పం చేద్దాం, మేము నిర్విఘ్నంగా ఉంటాము మరియు యజ్ఞ మాతను కూడా నిర్విఘ్నంగా ఉంచుతాము... మనం మన స్థితిని శ్రేష్ఠంగా మరియు నిర్వికల్పంగా తయారు చేసుకుని యజ్ఞమాత నుండి దీవెనలు తీసుకుందాము...